50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No H. NL 18 — విడిప్రతి 50 పైసలు — శుక్రవారం 5-9-1980

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 649
Rtn. డి. సి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కులిస్టులు, జాబితాలు
ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు,
రేడియో డయాగ్రాములను కాపీ లు
తీసియివ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 36

B. A./B. Com.,
(Final)
1. SSC Pass అయినవారు B.A./ B. Com.,కు అర్హులు.
2. పి విద్యార్హత లేకున్న B. A.,/ B Com., ఎంట్రన్స్‌కు అర్హులు.
3. 8th Class Pass అయినవారు, Senior Interకు అర్హులు.
వివరములకు మీ అడ్రసు కలిగిన కవరుకు 35 పై. స్టాంపులు అతికించి పంపండి.
RAJU TUTORIALS
H. O. Near V. R. College
B. O. Opp. Fish Market,
Nellore - Phone : 1843

# అధిష్ఠాన వర్గానికి అసహ్యం లేదా?

# డాక్టర్ చెన్నారెడ్డికిమాత్రం ప్రతిష్టా?



మంత్రిదండం. దినగండం!

మంత్రివర్గ ప్రతిష్టంభన, నాయకత్వ సమస్య అసహ్యంగా, రోతగా, జుగుప్సాకరంగా తయారైంది. చెన్నారెడ్డిగార్ని ముఖ్యమంత్రిగా కొనసాగనివ్వరు, ఆయన్ను పోనివ్వరు రాష్ట్రంలో, రాష్ట్రపాలనలో అస్థిరత్వాన్ని పెంచడమే కాదు, పార్టీ పరువు తీయడమేకాదు, అసమ్మతీయులను ఆశానిరాశలతో, చెన్నారెడ్డిగారిని చావుబ్రతుకులతో చిత్రహింసకు గురిచేస్తున్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకత్వసమస్య పార్టీ పరిధులనుదాటి పరిపాలన సమస్య అయిందని గుర్తించలేక పోతున్నారు. ఇంతపెద్ద రాష్ట్రంలోని శాసనసభ్యులతో, మంత్రులతో, ప్రజలతో చెలగాటమాడుతున్నారు; కీలు బొమ్మలుగా ఆడిస్తున్నారు. ఈ పరిస్థితి కాంగ్రెస్ అధిష్టాన వర్గానికి, ముఖ్యంగా ప్రధాని ఇందిరాగాంధీకి అసహ్యం అనిపించడంలేదా? కరకు నాయకత్వం అనుకునే ఇందిరాగాంధీ ఈ అనిర్ణయ వైఖరితో, వూగిసలాటలో పెర్తి పడడంలేదా? నాయకత్వానికి సంబంధించింది, ప్రభుత్వానికి సంబంధించిన ఇటువంటి అయోమయ స్థితి మున్నెన్నడూ ఎరుగము.

గతవారం మా రాజకీయ పరిశీలకుడు వార్త ఇచ్చారు — ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఢిల్లీనుండి హైదరాబాదులో దిగగానే నేరుగా రాజభవన్‌కు పోయి గవర్నరుకు రాజీనామా అందజేస్తారని, ఆ తర్వాత కొత్తనాయకుని ఎన్నిక జరుగుతుందని. పదకొండో తేదీకల్లా నూతన మంత్రివర్గం అధికార స్వీకారం చేస్తుందని వ్రాశారు. ఆ వార్త ఎంత సరైనదో రుజువైందికాని, అకస్మాత్తుగా అది అడ్డం తిరిగింది. చెన్నారెడ్డిగారు 3వ తేదీ రాత్రి పరిధానిని కలుసుకున్నారు; వెంటనే రాజీనామా ఇవ్వమని ఆమె కోరింది; ఆయన రాజీనామా పత్రం ఢిల్లీలోనే తయారు చేసుకొని, దాని నకలును మధ్యవర్తియైన భీష్మ నారాయణసింగ్‌కు ఇచ్చి, 4 వ తేది తెల్లవారగానే బయలుదేరి వచ్చారు. హైదరాబాదులో దిగేసమయానికి ప్రధాని నుండి ఆదేశం—ఇప్పుడే రాజీనామాపత్రం సమర్పించవద్దు అని; ముఖ్యమంత్రి విమానం దిగకముందే ఈ ఆదేశం అందచేయబడింది. విమానాశ్రయంనుండి నేరుగా రాజభవనుకు పోవలసిన ముఖ్యమంత్రి, తారనాకలోని తన నివాసానికి చేరుకున్నారు. ఇతరులకేకాదు, చెన్నారెడ్డిగారికి కూడా సందిగ్ధావస్థలో ముంచిన తరిణామం ఇది! ఇంతపెద్ద సమస్యను, ఇంత ముఖ్యమైన సమస్యను పరిష్కరించడంలో ఇందిరాగాంధీ ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య ధోరణిని వైఖరి పార్టీలోని ప్రతి ఒక్కరిని ఆవేదన పరచింది.

రాత్రి రాజీనామా ఇవ్వమని కోరింది; వద్దని మరునాడు ఉదయం ఆదేశించింది. ఆ ఎనిమిది గంటలకాలంలో ఆమె నిర్ణయం మారడానికి, ఆమె బుద్ధి చలించడానికి కారణమేమిటి ఎవ్వరికీ తెలియదు. ఎవ్వరూ

—కొరవ 7వ పేజీలో

## ఆశనిరాశలతో అసమ్మతీయులు-
## చావుబ్రతుకులతో చెన్నారెడ్డి
## చిత్రహింసకు గురైపోతున్నారు!

ఫోన్ : 884

5% డిస్కౌంట్

1-9-80 నుండి
30-9-80 వరకు

మరియు 1000 రూ. వంతున 3 ప్రైజులు

* డ్రా 1-10-1980 *

GWALIOR Show Room

ట్రంకురోడ్డు - నెల్లూరు.

ఇతర మిల్లుల సూటింగులు, షర్టింగులు కలవు.

## పోలండ్‌లో కార్మికుల సమ్మె, సామూహిక ప్రార్థనలు

# కమ్యూనిజంతోనే అన్ని సమస్యలు పరిష్కారంకావు!

ఇహ సంసారే బహుదుస్తారే
కృపయా పారే పాహి మురారే.

మురారే అనేమాట బదులు భగవాన్ అనే అర్థంవచ్చే మరొకమాటను ప్రార్థనలో వినియోగించి వుండవచ్చును. కాని, ఎర్రటి పోలాండ్ సీమలోని కార్మికజనావళి తమ కోర్కెలకై గావించిన సంఘర్షణసమరంలో సామూహిక ప్రార్థనలుగావించారు. దిక్కులేనివారికి దేవుడేదిక్కు!

అనగా, ఈశ్వర సీమలలో నిరీశ్వర వాదం సహజీవనంచేస్తూవున్నట్లే, నిరీశ్వర సీమలలో ఈశ్వరవాదం సహజీవనం చేస్తున్నది.

ఏ ఇజంలోనూ సమస్యలకన్నిటికీ సమగ్రమైన పరిష్కారం కానరాదు. కాకాకోవ్ అన్నట్లు రెండు ఇజంలలోని మంచి చెడ్డలను గుర్తించి, ప్రాజ్ఞులైనవారు లోకానికి వెల్లడిచేసే ఒక సమన్వయమార్గాన్ని చూపించవలెను.

కాకాకోవ్ ప్రస్తుతం సైబీరియాలో, సోవియట్ యూనియన్ ప్రభుత్వపు ఉత్తర్వులప్రకారం, అజ్ఞాత-అరణ్యవాసాలలో వున్నారు. ఆ దీర్ఘదర్శిని చెరవిడిపించి సమ్యక్ దర్శనంవైపుకు క్రెమ్లిన్ ప్రభుత్వం ప్రయాణింతురుగాక! ఈ లోగా పోలాండ్ కార్మికులు వాంఛించిన స్వేచ్ఛ-తమ యూనియన్లకు పార్టీ ప్రభుత్వాల కంట్రోల్ లేకుండా, ఎర్రటి సామాజిక వ్యవస్థకు అనుగుణంగానే నిర్మాణం అనగా పునర్నిర్మాణం చేసుకునే స్వేచ్ఛ-లభించుగాక!

**చుండి జగన్నాథం**

• • •

ప్రకాశం సంస్మరణ జరిగింది-110వ వర్థంతిన. ప్రకాశంవల్ల మనకు వెలుగు వస్తే, చేతులారా మళ్ళీ చీకట్లోకే వెళ్ళినాము. ఉత్పత్తి-వినియోగదార్ల సహకార సంఘాలు వర్ధిల్లివుంటే, రైతులపంటలకు గిట్టుబాటుధరలు, ప్రతిచిన్న-మధ్యతరహా-పెద్ద వ్యవసాయకునికీ జీవనం వృద్ధికి వచ్చేది, వ్యవసాయం దక్కని పరిశ్రమగా శోభించేది.

మంచిపనిచేయకున్నా, మంచిని చెడగొట్టే సామర్థ్యాన్ని సంపాదించుకొన్నాం! ఈ జాడ్యానికి చికిత్స జరగకపోతే, అందరూ అంధులైపోతారు.

○ ○ ○

చివరా అనుసరించిన మార్గాన్నే ఆరవ ప్లాన్-జెట్‌లో ఇం. కాం. ప్రభుత్వం అనుసరిస్తున్నదని అంటున్నారు. ఇందులో తప్పేముంది? మంచిని ఎక్కడున్నా గ్రహించడం నేర్చుకొనేవారికి దెరువు కలగదు.

కాని, అసలు కేంద్రంలో ఇం. కాం. ప్రభుత్వం పనిచేయని [Non-Performing] ప్రభుత్వం అనే అపఖ్యాతిని పొందడం దేశానికి మంచిదికాదు.

మన కేంద్రప్రభుత్వం ఏ పార్టీవారిదయినా, పని అంతో-యింతో జరగడం అవసరం. ఆయా పనులు ప్రజలకు నచ్చడం-నచ్చకపోవడాన్నిబట్టి, ఈ పార్టీ

-కొరవ 8వ పేజీలో

# గుండూరావు చిట్కాతో ఇతరరాష్ట్ర అసమ్మతీయుల నోళ్లు మూతపడినాయి!

ఇందిరాగాంధీ కత్తికి రెండువైపులా పదునున్నసంగతి జగమెరిగిన రహస్యమే. ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల రాజకీయ సంక్షోభ పరిష్కారంలో అది మరొకసారి విశదమైంది. చెన్నారెడ్డి రాజీనామా ఒకవంక కోరుతూనే, మరొకప్రక్క గుండూరావుకు తన మంత్రివర్గం విషయంలో సంపూర్ణ స్వాతంత్ర్యమిచ్చింది ప్రధాని.

ఈ ధోరణి ఈ రెండు రాష్ట్రాలకే పరిమితమైనదికాదు. అసమ్మతివర్గంఅనేది కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలన్నింటిలోను వుంది. ఆంధ్ర పరిణామం గమనించి తమ భవిష్యత్ వ్యూహం దిద్దుకోవడానికి వీరు కాచుకునివున్నారు: అవకాశం దొరకగానే తమ ముఖ్యమంత్రులమీద దాడిజరిపి, కేంద్రం అభ్యంతరంపెట్టడానికి వీలులేనివిధంగా, ఆంధ్రను ఎత్తిచూపి తమకార్యం సాధించుకోవాలని వీరు పన్నాగంపన్నారు. వారందరికీ గుండూరావు చిట్కా ఒక హెచ్చరిక; వారి ఆశలకు ఆశనిపాతం.

అసమ్మతివర్గం విషయంలో మన రాష్ట్రం పరిస్థితికి, ఇతర రాష్ట్రాలకు పోలికలేదని, ఇక్కడి పరిణామాలు ఇతరరాష్ట్రాలకు వర్తించవని ఇందిరాగాంధి స్పష్టంగా తేల్చిపారేసింది- ఈ దర్బారుద్వారా! ఈ దెబ్బతో ఆ అసమ్మతివర్గీయులు వీరు గారి పోయారు కిరికిరి పెట్టడంలో ఇందిరాగాంధీని మించినవారు లేరుకదా! అందుకే ఎక్కడ దెబ్బకొడితే, వీళ్ళనోళ్ళు మూతబడతాయో అక్కడే కొట్టింది: తనతో ఆటలాడుకోవాలనుకొన్న వారందరినీ ఆశక్తులనుచేసింది.

### చక్కెర ప్రహసనం


ఆఖరకు చక్కెర పంపిణీ ఒక ప్రహసనమైపోయింది. దేశంలో చక్కెర అమ్మకాలపై పూర్తి నిషేధం విధిస్తున్నట్లు ఒకరోజు చెప్పి, అదేరాత్రి ఒట్టిదేనని ప్రక్కరోజే ప్రకటించారు అధికారులు. ఈ ప్రహసనంవల్ల పదిరూపాయలకైనా దొరకుతుండిన చక్కెర ఒక్కదెబ్బతో చీకటిబజారులోకి ఎగిరిపోయింది. ఇంత సమర్థవంతంగా పనిచేస్తున్నాయి మన ప్రభుత్వాలు.

**ఈవారం....**

### ధరల తగ్గింపు-దివాలాకోరుతనం!

సబ్బులు, టూత్ పేస్టులు, కార్లు స్కూటర్ల వైర్లు వగైరా వస్తువులమీద

—కొరవ 10వ పేజీలో

COST COMPARISION :

| Details | LAMP USING DRYCELLS: | LAMP USING LEAD ACID CELLS |
|---|---|---|
| Purchase Price | Approx. Rs. 40/- per lamp Taxes Extra. | Approx. Rs. 330/-per lamp set inclusive of charger, filler plug key and squeeze bottle. Inclusive of taxes and excise duty at prevailing rates. |
| Intermittent use | Assume 4 Hr/week | Assume 8 hr/week |
| Charge of cells | Approx Rs.7/- per week | Nil |
| Charging cost | Nil | Approx. Rs. 0.05 paise/week |
| Dry cell replacement for 4 years. | Approx. Rs. 1400/- | Nil |
| Recharging, top-up and other maintenance cost for 4 years or 400 cycles of charge & discharge, which ever is less. | Nil | Approx. Rs 360/- |
| Total cost for 4 years | Approx, Rs. 1440/- | Approx. Rs. 360/- |

STOP PRESS

Stop Decoits
Stop Robbers
Stop Murderers
Stop Rapes
Stop Electricity breakdown
Useful for every house, Factories, Cinema Halls, Hotels, Shops, Banks, and Useful for every purpose in the night. Very Handy for Night Watchmen.

For Details, please contact :

**The Mica Chamber of Commerce,**

GUDUR, NELLORE DT. (524 101)

Agents for : NELLORE and PRAKASAM Districts.

# హద్దులలో ముద్దులు!

కొన్ని హద్దులలో తెరపై ముద్దులు అనుమతించే ఆలోచన ప్రభుత్వ పెద్దల కుందట. ఏమిటయ్యా ఆ హద్దులు అంటే 'ఆర్ట్ సినిమా'లనబడే చిత్రాలలో మాత్రమే ముద్దులు పెట్టుకోవచ్చునట. అందులోనూ కొన్ని షరతులున్నాయట.

నటులు ముద్దు కళాత్మకంగా పెట్టుకోవాలట; రెండుకంటె ఎక్కువ ముద్దులు పెట్టుకోగూడదట; కథాకమామీషుకు సంబంధించి మాత్రమే ముద్దు పెట్టుకోవాలట. ఈ షరతులన్నిటికి లోబడి వచ్చినేరి ముద్దు పెట్టుకున్నా, అది క్లోజప్ లో పెట్టుకోకూడదట!

ఇన్ని హద్దుల మధ్య కదిరిగిలో య ముద్దు, అదెంత మురిపెంగా వుంటదో ఊహించలేము గానీ, మొత్తమ్మీద ఇది మన నిర్మాతలంతేసంతోషించే విషయం గాదేమో అసలు ఆర్ట్ సినిమాల్లో మాత్రమే ముద్దులనేసరికి, మన నిర్మాతలు బీరుగారిపోయుంటారు. ముద్దుల అర్జెంటుగా అవసరమైంది కమర్షియల్ సినిమాలకే గాని, ఆర్ట్ సినిమాలకు కాదు.

సరే, ముద్దులకోసమైనా ఆర్ట్ సినిమాలు తీద్దామని ఎగబడే నిర్మాతలకు, అక్కడా షరతులు సంకెళ్ళు తగులుకొంటున్నాయి. కళాత్మకంగా ముద్దుపెట్టుకోవాలట! ముద్దులో కళాత్మకమేమిటో ఏలినవారికే తెలియాలి పైగా నటులు కళాత్మక ముద్దు లన్నీ కాదేమో రేషన్! రెండంటే రెండే ముద్దులు పెట్టుకోనిస్తారు. ఆతర్వాత ఎంత ముద్దొచ్చినా, ముక్కుమూసుకో వల్సిందేనన్న. ముద్దుల తీర్చుకోడానికి ఛాన్సులేదు! మరొక రెండు పెట్టుకుంటే వాళ్ళ సొమ్మేంపోతుందోమరి!

కథకు సంబంధించి ముద్దుపెట్టుకోవాలంటే, ఛాన్సివ్వాలికదాఅని అవసరమున్నా లేకున్నా ముద్దుపెట్టుకోకూడదని అంటున్నారు. ఐతే మన నిర్మాతలకిదేమంత కష్టమైన షరతుకాదు. ముద్దు అనుమతించాల్సేకానీ, కథదేముంది ఎట్లా పడితే అట్లా మార్చేసుకోవచ్చు; ముద్దు పెట్టందే కథ అంగుళంకూడా కదలదని మెరాయించుకొనేట్టుచేయవచ్చు.

ఐతే యిన్ని సర్కసుఫీట్లుచేసి ముద్దు పెట్టుకున్నా పుణ్యం పురుషార్థం దక్కనివ్వకుండా, లాంగ్ షాట్ లో ముద్దుకూడా ఒక ముద్దేనా అని నాలుక చప్పరించేస్తున్నారు కొందరు నిర్మాతలు. లాంగ్ షాటైనా, క్లోజప్ అయినా ముద్దు ముద్దేకదా! దానికీ ఈ లాంగు, క్లోజు అనే షరతులెందుకని కొందరు వాపోతున్నారు.

అసలిదంతా అనవసరమైన చర్చంనే నిర్మాతలూ లేకపోలేదు. వారి దృష్టిలో తెరపై ముద్దులున్నా ఒకటే లేకున్నా ఒకటే. ముద్దును తలదన్నే రెండర్థాల మాటలు నాలుగర్థాల బూతుపాటలు-దుమారం రేపే కవులు చల్లగా వున్నంత కాలం; అరమరికలులేకుండా, తమ ఒంటిమీది చూపడానికి తారామణులు సంసిద్ధంగా వున్నంత కాలం; రేపుస్నానాల వగైరాలమీద సెన్సార్ వారు కత్తెర పెట్టనంతకాలం ఈ ముద్దులను అనుమతిస్తే ఎంత, అనుమతివ్వకపోతే ఎంత-అన్నారొక నిర్మాత.

## రాఘవేంద్ర వైభవం

ఒక జిల్లాలో, ఒక ప్రాంతానికో పరిమితమై వుండే దేవుళ్ళకి సినిమాద్వారా ప్రచారం ఇవ్వడం ఈ మధ్య అలవాటైన ధోరణి. ఈ ధోరణిలో ఇదివరకే అయ్యప్ప సినిమా వచ్చింది. ఇప్పుడు మంత్రాలయం, శ్రీ రాఘవేంద్ర వైభవం రానున్నది. రాఘవేంద్రస్వామి మహిమలను విరివిగా ప్రదర్శించే ఈ చిత్రానికి 30 లక్షల రూపాయలు ఖర్చయిందట. చంద్రకళ రామకృష్ణ నాయికానాయకులుగా నటిస్తున్నారట.

మంత్రాలయం అంటే తెలుసుకదా. ఎమ్మెల్యే శ్రీ వీరన్న షణ్మాన ఆంధ్రులందరికీ సుపరిచితమైన దేవాలయమే ఇది.

## సినిమా

## మాటకారి మన్మథుడు

హిందీచిత్ర నిర్మాతలు తమ పాటల రికార్డింగ్ కోసం లండన్ కు ఎగబడుతుంటే మన నిర్మాతలు బొంబాయికి పరుగెడుతున్నారు. అర్చన ఎంటర్ ప్రైజెస్ వారు నిర్మిస్తున్న 'మాటకారి మన్మథుడు' పాటల రికార్డింగ్ బొంబాయి, ఫేమస్ స్టూడియోలో జరుపుతున్నారట. అంతే కాదు, ఒక పాటని హిందీ గాయకులు సులక్షణా పండిట్, మన్నాడే పాడుతున్నారట.

## అగ్నిపూలు

తెలుగు సినిమారంగంలో అతి పెద్ద సినిర్మాత డి. రామానాయుడు తన కొత్త చిత్రానికి అగ్నిపూలు అని పేరు పెట్టారట. 'అగ్నిపూలు' అన్న పేరు విని, అదేదో ప్రయోగాత్మక మనుకోనవసరంలేదు; ఇది పక్కా వ్యాపారచిత్రమే. కృష్ణంరాజు, శరత్ బాబు, జయసుధ, జయప్రద, రమాప్రభ ఇతరులంతా ఇందులో నటులు. షూటింగు మొత్తం మైసూరులో జరుపుతారు.

## అక్కినేనితో ప్రేమాభిషేకం

దాసరి, అక్కినేని, శ్రీదేవిలకు ప్రేమాభిషేకం చేస్తున్నారు. ఇది అన్నపూర్ణా స్టూడియోస్ వారి చిత్రమట. దాసరే మాటలు, పాటలు, చిత్రానువాదం, కథ, దర్శకత్వం వగైరా వగైరాలన్నీ చూస్తున్నాడు. దీనికి కనకాభిషేకం చేసే అవకాశం ప్రేక్షకులకు పై సంవత్సరం దాకా లభించదు.

దాసరి, నాగేశ్వరరావుల ఇంకొకచిత్రం శ్రీవారి ముచ్చట్లు కాశ్మీర్ లో షూటింగు జరుపుకొంటున్నది. ఇందులో అక్కినేని తోడుగా జయసుధ, జయప్రదలు నటిస్తున్నారు. ✱

# హిందీ 'యమగోల' వివాదం-పాఠకుడికి సమాధానం

ఆగస్టు అరవన నాశొక, పాఠకుడు రాసిన ఉత్తరం అందింది. ఉద్యోగరీత్యా అత్యవసరంగా హైదరాబాదు వెళ్ళవలసి వచ్చి, వెంటనే జవాబు రాయలేకపోయాను మనదేశంలో, అమాయకత్వం అజ్ఞానం యే స్థాయిలో యింకా ప్రజల మెదళ్ళని తొలుస్తున్నాయో ఈ ఉత్తరంచూస్తే తెలుస్తుంది.

హిందీ యమగోల విషయాన్ని విరసిస్తూ జమీందారైన జూలై 18 తేది సంచికలో నేను రాసిన వ్యాఖ్య చదివి ఒక పాఠకభక్తుడు (లేక భక్తపాఠకుడు) రాసిన ఉత్తరం అది.

ఈ ఉత్తరంలో జమీందారైన సినిమా వ్యాఖ్యాత మీద (అంటే నామీద) రెండు ప్రధాన విమర్శలున్నాయి. ఒకటి: నేను హిందూమతాన్ని విమర్శించానని. రెండు: హిందూ ధర్మసూత్రాలను గురించి, ఉపనిషద్ రహస్యాలను గురించి నాకేమీ తెలియదని.

నా వ్యాఖ్యానంలో నేనుహిందూమతాన్ని నిరసించడం కానీ విమర్శించడంకానీ చేయలేదని అది చదివిన (తెలుగు తెలిసి వుండాలి) వారికి సులభంగానే అర్థమవుతుంది. వ్యంగ్యానికీ, అవహేళనకీ భేదం తెలియని దశలోనే ఉపనిషద్రహస్యాలు బోధించిన పెద్దలు యింకా వుండటం విచారించవలసిన విషయం. పేరాసి సంవత్సరాలుగా నరనరాన జీర్ణించుకుపోయున్న మతభావన 'లోక్ పర్ లోక్'వంటి చిత్రం వల్ల కరిగిపోతే యిక అదేమి మతం! వ్యక్తగతకాల్లో ఒక్క హిందూమతానికే కాదు, క్రైస్తవమతానికీ, ఇస్లామిక్ మతానికి కూడా తరగని విశ్వాసముంది. ఆ మతాల

## 'పాదుషా'


వారికి కూడా పరలోకం వుంది. పరలోక దేవతలు, దూతలూ వున్నారు. వారికి మూరత్కి మూడుగజాల లోతున పాతుకపోయివుంది. ప్రపంచమతాలన్నీ అతిమ సమాజంలో పాటిమానవుండేది ఆదికారం సంపాదించడానికి స్వార్థపరుల మెదళ్ళనుంచి పుట్టుకొచ్చినవే-అయినా యిక్కడ మతచర్చ అనవసరం! ఒక సినిమావల్ల ఒక మతానికి అపకారం జరుగుతున్నదనే కొందరు వ్యక్తుల వాదనని కాదని ఖండించడమే నేను చేసింది.

ఈ 'యమగోల' (తెలుగు) జీవితం తిరుపతికో విజయవాడకు ఆ పుణ్యక్షేత్రంలో నిలిపించే ప్రజలు దానిని

-కొరవ 11వ పేజీలో


కొత్తది
నల్లది
శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్ లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, ఇది తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.

ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షించబడినది.
మీ పెన్ టార్చ్, రికార్డ్ ప్లేయర్, మల్టీ-బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త
నిప్పో
సూపర్ బ్యాటరీ

National
సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత, ఇండో నేషనల్.

# జిల్లావార్తలు

[5వపేజీ తరువాయి]

లోని దాం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం గురించి బయటపడిన ఆరోపణలే నిదర్శనం. డి. ఎం. ఒ. ఒకసారి విచారించడం అవసరం.

## పొదలకూరు పశువులాస్పత్రి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలేకాదు, పల్లెల్లోని పశువుల ఆస్పత్రుల గురించి కూడా అవే ఆరోపణలు. నెల్లూరు తాలూకా పొదలకూరు ఆస్పత్రిలో పిచ్చికుక్క కాటుకు ఇంజక్షన్ వేయాలని పశువైద్యునికి మామూలు చెల్లించాల్సిందేనట. డబ్బిచ్చినా చికిత్స సరిగా వుండడంలేదట. ఏదేమైనా

## ఆత్మకూరు

## అధ్వాన్న పంచాయితీ

ఆత్మకూరు పంచాయితీ అధ్వాన్నంగా, అధ్వాన్నంగా వున్నదని గ్రామస్తుల గోల పెడుతున్నారు. ఊరిమధ్యలో ఒకసత్రం వుంది. అక్కడ ఒక మంచినీళ్ళ పైపు పంక్చరై రోడ్డంతా జలమయంగా వుంది; ఆ సత్రంలోనే ఒక కమ్యూనిటీ రేడియో గది వుంది. దాన్ని టీ బంకులు, ఆక్రమించేస్తున్నాయి. హరిజనవాడ నిండా మురుగు గుంటలే. వాటినుంచి వచ్చే దుర్వాసన, దోమల దాడి దుర్భరంగా వుంది. హరిజనవాడకు రోడ్డుకూడా లేదు....ఇవన్నీ గ్రామస్థులు ఎత్తిచూపుతున్న సమస్యలు. వీటి గురించి పంచాయితీ అధికార్లకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదు వారు. పంచాయితీ నిద్రపోతున్నదా

## గూడూరు లారీప్రమాదాలు

## ఇద్దరి మరణం

గూడూరు దగ్గర 1 తేది, మందపాటి గోపాలయ్య (21) అనే యువకుడు లారీ క్రిందపడి చనిపోయాడు. గోపాలయ్య సైకిల్‌మీద పోతుండగా రాపూరు నుంచి నాయుడుపేట పోతుండిన లారీ (ఎ. పి. ఎస్. 8700) అతన్ని గుద్దింది, అక్కడికక్కడే చనిపోయాడు.

గూడూరు రాజావీధి జనార్దనం దగ్గర 20 తేది రాత్రి జరిగిన ఇంకొక లారీ ప్రమాదంలో చిక్కవి శిద్దమ్మ (60) అనే వృద్ధురాలు చనిపోయింది. శిద్దమ్మ ఆర్. టి. సి. బస్సు దిగి, రోడ్డు ప్రక్కకు పోతుండగా, వాలాజా నుండి వస్తున్న లారీ (టి ఎం. జడ్. 5540) ఒకటి వచ్చి ఆమెను గుద్దిందట. అంతే ప్రాణాలు పోయాయి.

## గూడూరు దారుణం-

## భర్తే భార్యను చంపాడు!

గూడూరులో 30 తేది సెకం సుబ్బరామయ్య అనే గిరిజనుడు, తనభార్య రమణమ్మను పీక కోసి చంపేశాడట. సుబ్బరామయ్య రమణమ్మ మూడవ భార్య. ఆమెకు ఇతను రెండవమొగుడట. అయినా రమణమ్మ శీలంమీద సుబ్బరామయ్యకు అనుమానమట. మొన్న 30 తేది ఆమెను ఒకరి ఇంటిలో వుండడం చూసి, కోపం పట్టలేక కసిదీరా పొడిచాడట. ఆమె అక్కడికక్కడే చనిపోయింది. పోలీసులు సుబ్బరామయ్యను అరెస్టుచేశారు.

## పది కొత్తరూట్లతో

## 70 గ్రామాలకుబస్సుసౌకర్యం

నెల్లూరు గ్రామాలకు బస్సుసౌకర్యం కల్పించే 10 కొత్త బస్సురూట్లను రవాణా శాఖాధికారులు మంజూరు చేశారు. ఈ రూట్లలో ఈ నెలాఖరుకు బస్సులు తిరుగుతాయట. కొత్తగా మంజూరుచేసిన రూట్లు ఇవి:-

నెల్లూరునుంచి దామరమడుగుమీదుగాపొన్నపూడి పట్టుపాళెం; కోవూరు, రాజుపాళెంమీదుగా తలమంచి; దేవరపాళెం ఇస్కపాళెం, బుచ్చిరెడ్డిపాళెం వగైరా గ్రామాల మీదుగా రంగసముద్రం; కొరిమెర్ల, సంగం, బుచ్చిమీదుగా శ్రీకొలను; కలువపల్లె నుంచి పూలతోట, దొరవారి సత్రం, సూళ్ళూరుపేటల మీదుగా వాటంబేడు, కుప్పం హరిజనవాడ; కోలనుకుదురు నుంచి బద్దెవోలు, గూడూరు, చిల్లకూరు, ఓడూరువగైరా గ్రామాలమీదుగా రెట్టపల్లి; గూడూరు నుంచి పాలిచర్లపాళెం, తిక్కవరం, చింతవరం గ్రామాలమీదుగా బల్లవోలు; నెల్లూరు నుంచి అన్నారెడ్డిపాళెం, బుచ్చి మీదుగా మినగల్లు సూళ్ళూరుపేట నుంచి అరెగుంటం, ఆనెపూడి, పూలతోటం మీదుగా దొరవారిసత్రం; నెల్లూరు వి. ఆర్. కళాశాల కాలేజి నుంచి పాపిరెడ్డిపాళెం.

## రాపూరు ఘరానా మోసం

రాపూరు, విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీరు ఆఫీసు సిబ్బందిని ఇటీవల ఒక వ్యక్తి చిత్రంగా మోసంచేసి వందరూపాయలు ఎత్తుకుపోయాడట. తన పేరు ఎం. రాజు అని, తమిళనాడులోని సౌభాగ్య ఎక్స్‌ప్రెస్ అనే కంపెనీ ఏజంటునని, క్యాలెండర్లు, ఆమడ్లాలకు ఆర్డర్లు తీసుకొని, సామాన్లు పంపుతామని చెప్పి, అడ్వాన్సు పుచ్చుకొని అంతుచిక్కకుండా పోయాడట. తీరావిచారిస్తే అసలా కంపెనీయే బోగస్ అని తేలిందట. ఇత రులు మోసపోకండి; అని చెప్తున్నారు ఆ అసిస్టెంట్ ఇంజనీరు.

## తుమ్మగుంట జ్యోతిమండపం

కోవూరు తాలూకా తుమ్మగుంటలో అయ్యప్పస్వామి దేవాలయముంది. ఎందువల్లనో అది ఇటీవలదాకా మరుగునపడి వుండేది. అయితే ఈమధ్య నెల్లూరులో అయ్యప్ప భక్తి పెరిగి అది ప్రాచుర్యం లోకి వస్తున్నది.

ఆ దేవాలయంలో ఒక జ్యోతిమంటపం కట్టడానికి ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధి నుండి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం ఇచ్చారట. దానికితోడు ఎమ్మెల్యే శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి దంపతులు ఐదువేల విరాళం ఇచ్చారట. పని జరుగుతున్నది. ★

## పెండ్లిండ్లు

(5 వ పేజీ తరువాయి)

కోవూరు శ్రీ నన్నపరెడ్డి రాధాకృష్ణారెడ్డి కుమార్తె పద్మజకు కస్తూరిదేవి విద్యాలయంలో- కల్యాణాలు జరిగాయి.

### 23 తేది

★ కురిచిపాళెం బూస్వామి శ్రీ బంగుటూరు లక్ష్మీనరసారెడ్డి కుమారుడు హరిశ్చంద్రారెడ్డికి, నెల్లూరు శ్రీ కోడూరు వెంకటరామరెడ్డి కుమార్తె మాధవికి టౌన్ హాల్లో-

★ నెల్లూరు నార్తురిజర్వ్ పి.డబ్ల్యు.డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ వి. శ్రీరాములురెడ్డి కుమార్తె, బి. ఏ. పట్టభద్రురాలు రాణీ రత్నరాజ్యలక్ష్మికి, విజయవాడ శ్రీ సిహెచ్. రామచంద్రరావు కుమారుడు, ఎం. ఎస్‌సి. పట్టభద్రుడు నాగేంద్రకు వెంకటేశ్వర కళ్యాణమంటపములో-

★ నరసింగాపురం - శ్రీ పెద్దిరెడ్డిగారి వేణుగోపాలరెడ్డి కుమార్తె ఎం. ఎ. విదుషీమణి నివేదితకు, వాయిల్పాడు శ్రీ చిన్నపరెడ్డివారి వేమిరెడ్డి కుమారుడు, ఎం.ఎస్‌సి. పట్టభద్రుడు సుధాకరరెడ్డికి 24 తేది తిరుపతిలో. వివాహాలు జరిగాయి.

### 24 తేది

★ పొట్టేపాళెం పొడుగు వర్చంట్ శ్రీ కొండపూడి మల్లారెడ్డి కుమారుడు సురేష్‌కు: పెనుబర్తి- స్వర్గీయ కందుల శివరామకృష్ణారెడ్డి కుమార్తె ఉమకు వెంకటేశ్వర కళ్యాణమండపంలో-

★ గూడూరు మాజీ సమితిరాజు, రాజకీయాంలో రాణకెక్కలేకున్నా, బెంగుళూరు హోటల్ వ్యాపారంలో వృద్ధికెక్కుతున్న, స్నేహ సంపన్నుడు, విద్యార్థుడు శ్రీ ఈపూరు కుమారస్వామిరెడ్డి కుమార్తె శిరీషకు, మద్రాసు శ్రీ పి. బలరామరెడ్డి కుమారుడు, ఎం. బి. బి. ఎస్ పట్టభద్రుడు డాక్టర్ సుకుమార్‌కు మద్రాసులో-

★ వాయుడుపేట మిత్రుడు శ్రీ గారి మాధవయ్యనాయుడు కుమార్తె రాణికి, నెమ్మలి - కోరా కృష్ణమనాయుడు కుమారుడు, డెప్యూటీ అగ్రికల్చరాఫీసరు కె. శ్రీనివాసులునాయుడికి 21 తేది కాళహస్తిలో-

★ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎ. కమల, పాలిక్లినిక్ డాక్టరు బెజ్జ దశరథరామరెడ్డిగార్ల కుమార్తె డాక్టర్ కల్పనకు మద్రాసు.రిటైర్డ్ జడ్జి శ్రీ ఎ. చిదంబరం కుమారుడు డాక్టర్ రాఘవనాకు 25 తేది మద్రాసులో-

★ హైదరాబాదు - డెప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ శ్రీ ఎస్. హనుమంతరావు కుమార్తె బి. ఎస్‌సి పట్టభద్రురాలు పద్మావతికి. కృష్ణాజిల్లా రాకుంపాడు శ్రీ తిపిరినేని సుబ్బారావు కుమారుడు- కంప్యూటర్ సైన్సులో ఎం.ఇ. పిహెచ్‌డి. తోపాటు బంగారుపతకంకూడా పొందిన మేధావి రాజారావుకు 23 తేది హైదరాబాదులో_వివాహాలు జరిగాయి. ★

నాలుగు ఏళ్ళు
నాలుగు యుగాలుగా ఉంది!
ఆయన పవిత్రస్మృతి
ఇక ఎన్ని ఏళ్ళయినా
మా హృదయాలలో
ఆరని జ్యోతి

తే 9-9-1980 ది
చతుర్థ వర్ధంతి
కర్పూర నీరాజనం



## శ్రీ ఆల్తూరు రామరెడ్డి

పవిత్రాత్మకిదే మానివాళి

-బంధుమిత్రులు.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A P)